Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 338
పేజీలు : 3
మంగళవారం 14.07.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







# ”హర్మ్యాజ్ జలసంధిని మేమే స్వాధీనం చేసుకుంటాం



- ఇకపై మాకే డబ్బులు కట్టాలి: ట్రంప్?
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపణ

**టీ మీడియా, జులై 13, ఢిల్లీ బ్యూరో :**

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకంగా ఉన్న హర్మ్యాజ్ జలసంధి విషయంలో అమెరికా– ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్– హర్మ్యాజ్ జలసంధిని తామే స్వాధీనం చేసుకుంటామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ ఇరాన్‌కు ఎలాంటి నియంత్రణ ఉండబోదని ఘాటు హెచ్చరికలు చేశారు. ఇదే సమయంలో అమెరికా సైన్యం ఇరాన్‌పై మరోసారి భీకర వైమానిక దాడులు నిర్వహించగా, ఇరాన్ కూడా యూఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ దాడులకు ప్రతిస్పందిస్తోంది. దీంతో పశ్చిమాసియాలో మరోసారి పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో జరిగిన చర్చల్లో కాల్పుల విరమణకు సంబంధించిన అన్ని అంశాలపై ఇప్పటికే ఒప్పందం కుదిరిందన్నారు. అయితే చివరి క్షణంలో ఇరాన్ వెనక్కి తగ్గి కొత్త మార్పులు కోరిందని ఆరోపించారు.

**మాకు డబ్బులు కట్టాలి: ట్రంప్**

'నిన్న 11 గంటలపాటు సమావేశం జరిగింది. అన్ని అంశాలపై అంగీకారం కుదిరింది. సమావేశం ముగిసిన తర్వాత మళ్లీ ఫోన్ చేసి కొన్ని మార్పులు చేయాలని చెప్పారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ ఇలానే వ్యవహరిస్తోంది. ఇది చాలా కాలం కిందటే ముగియాల్సిన అంశం.' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ ఇప్పటివరకు అమెరికాతో కుదుర్చుకున్న అనేక ఒప్పందాల్ని ఉల్లంఘించిందని కూడా ఆయన ఆరోపించారు. 'వారితో ఇప్పటికే 10 ఒప్పందాలు చేసుకున్నాం. ప్రతిసారీ అవే ఉల్లంఘించారు. ఇక మీదట వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయి. హర్మ్యాజ్ జలసంధిని మేమే నియంత్రిస్తాం. అందుకు మాకే డబ్బులు చెల్లించాలి. మా ఆధీనంలోనే ఉంచుకుంటాం. నిర్వహణ బాధ్యతల్ని కూడా మేమే చేపడతాం. సంరక్షకులుగానూ వ్యవహరిస్తాం. ఇప్పటివరకు ఎలాంటి ప్రతిఫలం లేకుండానే అమెరికా ఆ జలసంధికి రక్షణ ఇస్తూ వచ్చింది. ఇక ఆ పరిస్థితి ఉండదు. ధనిక దేశాలు చెల్లింపులు చేయాల్సిందే. మా వాళ్లను ప్రమాదంలో పడేసినందుకు ఇది పరిహారం' అని హెచ్చరించారు ట్రంప్.

ట్రంప్ వ్యాఖ్యలతో పాటు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా జులై 12న ఇరాన్‌లోని పలు కీలక సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ప్రకటించింది. అధికారిక ప్రకటన ప్రకారం– ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత రాడార్ కేంద్రాలు, క్షిపణి, డ్రోన్ మౌలిక సదుపాయాలు, ఫాస్ట్ అటాక్ మిలిటరీ బోట్లను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిపినట్లు వెల్లడించింది. దాడులు చేసిన దానికి సంబంధించిన వీడియోలను కూడా విడుదల చేసింది.

**అమెరికా దాడుల్ని తీవ్రంగా ఖండించిన ఇరాన్**

మరోవైపు అమెరికా చర్యల్ని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. గత 24 గంటల్లో అమెరికా జరిపిన దాడులు ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించడమే కాకుండా, అంతర్జాతీయ శాంతి భద్రతలకు కూడా తీవ్రమైన ముప్పుగా మారాయని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అమెరికా హర్మ్యాజ్ జలసంధి భద్రతా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల ప్రపంచ సముద్ర వాణిజ్య రవాణాపై ప్రతికూల ప్రభావం పడుతోందని కూడా ఇరాన్ ఆరోపించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది అమెరికానేనని, ఇరాన్ రవాణా మౌలిక సదుపాయాలు, ఫిషింగ్ బోట్స్, ఇతర వాతావరణ కేంద్రాలపై దాడులు జరిపిందని పేర్కొంది.

**ఇరాన్ కూడా భీకర దాడులు**

ఇదే సమయంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ– అమెరికాతో కుదిరిన అవగాహనా ఒప్పందం ప్రస్తుతం సంక్లిష్ట దశలోకి వెళ్లిందన్నారు. హర్మ్యాజ్ జలసంధికి సంబంధించి ఇరాన్‌కు ఇచ్చిన గడువు పూర్తికాకముందే అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. అమెరికా కావాలనే ఈ ఒప్పందాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసిందని కూడా విమర్శించారు. ఈ పరిణామాల మధ్య ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) కూడా ప్రతిస్పందించింది. అమెరికా తాజా దాడులకు ప్రతీకారంగా ఒమన్, బహ్రెయిన్, కువైట్ ప్రాంతాల్లోని లక్ష్యాలపై దాడులు జరిపినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా లేదా దాని మిత్రదేశాలు మరోసారి సైనిక చర్యలకు దిగితే మరింత తీవ్ర ప్రతిస్పందన తప్పదని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఇటు మరోసారి హర్మ్యాజ్ కేంద్రంగా ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# విరాళాల చోరీపై నివేదిక సమర్పించండి'

- సిట్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

**టీ మీడియా, జూలై 13, ఢిల్లీ బ్యూరో :**

అయోధ్య రామాలయం విరాళాల చోరీపై దర్యాప్తు పురోగతి నివేదికను సమర్పించాలని సిట్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. విరాళాల చోరీ వ్యవహారంపై తగిన వివరణ ఇవ్వాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు, ఇంకా కేంద్రానికి కూడా నోటీసులు జారీ చేసింది. రామాలయంలో భక్తులు సమర్పించిన కానుకల చోరీ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. రామాలయ వ్యవహారాలను పర్యవేక్షించే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆలయ ట్రస్ట్ వ్యవహారాలు, పరిపాలనకు సంబంధించిన ఆర్థిక అవకతవకలు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సీబీఐ నేతృత్వంలో దర్యాప్తు చేయాలని కోరారు. కోట్లాది మంది భక్తులు, దాతల విశ్వాసాన్ని నిలబెట్టడానికి అవసరమైన నియంత్రణ, పర్యవేక్షణ, ఆడిట్ యంత్రాంగాలను ఏర్పాటు చేసే విధంగా కేంద్రం, యూపీ ప్రభుత్వం, ట్రస్ట్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో వివరించారు. ఎఫ్ఐఆర్ లేదా సాధారణ క్రిమినల్ కేసు కూడా నమోదు చేయకుండానే సిట్ ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభించిందని పిటిషనర్లు ఆక్షేపించారు. ట్రస్ట్‌కు సంబంధించి నిధుల దుర్వినియోగం, ఇతర అవకతవకలకు సంబంధించిన నివేదికలు చివరికి నిజమని తేలినా, తేలకపోయినా, అవన్నీ అయోధ్య పూర్వ వైభవాన్ని పునరుద్ధరణకు పోరాడిన తరాల్లో తీవ్ర ఆందోళనను కలిగించాయన్నారు. ఇందులో ఉన్న అంశాలు కేవలం 'కాగ్నిజబుల్' (పోలీసులు స్వయంగా కేసు నమోదు చేసే) నేరాలకు సంబంధించినవి మాత్రమే కాదని, అసంఖ్యాక భక్తులు, ప్రజల విశ్వాసం, మనోభావాలు, నమ్మకాలపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని తెలిపారు.



ట్రస్ట్? విరాళాలు, కానుకల పూర్తి వివరాలు ఇవ్వాలని పిటిషన్

శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పడిన నాటి నుంచి స్వీకరించిన అన్ని విరాళాలు, కానుకల పూర్తి వివరాలను అందించేలా సుప్రీం కోర్టు ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ వివరాల్లో నగదు విరాళాలు, బ్యాంకు బదిలీలు, డిజిటల్ చెల్లింపులు, విదేశీ విరాళాలు, వస్తు రూపంలో విరాళాలు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులతో పాటు, వాటి అకౌంటింగ్, సంరక్షణ, వినియోగానికి సంబంధించిన వివరాలు కూడా చేర్చాలని తెలిపారు.

సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామన్న సొలిసిటర్ జనరల్

ఈ సందర్భంగా కేసు విచారణలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను సీల్డ్ కవర్‌లో

మిగతా 3లో..

# కాంగ్రెస్ పాలనలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు

**?టీ మీడియా, జులై 13, కొత్తగూడెం :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీజేపీ సింగరేణి భరోసా యాత్రజరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు బొగ్గు కుంభకోణంజరినట్లు కిషన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన బొగ్గు కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని వివరించారు. బొగ్గు గనుల కేటాయింపు పారదర్శకంగా చేపట్టాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల 2. తాడిచర్ల 2 బ్లాక్ లో గ్రేడ్–8 బొగ్గు అందుబాటులో ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.మరో 40,50 ఏళ్ల పాటు తాడిచర్ల 2 బ్లాక్ లో నాణ్యమైన బొగ్గు దొరుకుతోందని

మిగతా 3లో..



# మత్తుకు అలవాటు పడి - విక్రయదారుల అవతారం

- పారిశ్రామిక వాడల్లో గుప్పుమంటున్న గంజాయి

**టీ మీడియా, జూలై 13, మహబూబ్?నగర్? :**

మాదక ద్రవ్యాల వినియోగం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అంతటా పెరుగుతోంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో గంజాయి వాడకం ఎక్కువగా ఉంది. ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలో పరిశ్రమలు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నాయి. జడ్చర్లలో సెజ్? ఉండటంతో అక్కడ వివిధ రాష్ట్రాల వారు ఉంటున్నారు. వారిలో గంజాయి పీల్చేవారి సంఖ్య అధికంగా ఉంది. దాంతో ఆ ప్రాంతం అంతా మత్తులో తూలుతోంది.

**3, 5, 10 గ్రాముల వరకు ప్యాకెట్ల రూపంలో**

ఆంధ్రప్రదేశ్–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతుంది. ఈ ప్రాంతం గుండా ప్రయాణించే వ్యక్తులు తమ స్వస్థలాల నుంచి తిరిగి వచ్చేటప్పుడు గంజాయిని వెంట తెచ్చుకుంటారు. 3, 5, 10 గ్రాముల వరకు ప్యాకెట్ల రూపంలో తయారు చేసి గ్రాముకు రూ.100 నుంచి రూ.150 చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. అమ్మేవాళ్లు అటు పరిశ్రమలో పని చేస్తూ, ఇటు గంజాయి వ్యాపారం చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంత యువత, విద్యార్థులు దీనికి బానిసలుగా మారుస్తున్నారు.

**గంజాయి దందాలో మహిళలు**

ఈ గంజాయి దందాలో మహిళలు కూడా పాల్గొంటున్నారు. జడ్చర్ల బస్టాండులో మే 11న ఆబ్కారీ శాఖ తనిఖీల్లో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అయితే పట్టుబడ్డ మహిళలిద్దరూ పశ్చిమ బెంగాల్?కు చెందిన వారుగా గుర్తించారు. అక్కడ నుంచి తెచ్చి ఇక్కడి పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

**అలవాటు పడి విక్రేతలుగా అవతారం**

ఈ ప్రాంతానికి వచ్చి పని చేస్తున్న కార్మికుల్లో 80 శాతం పైగా బిహార్?, ఒడిశా, పశ్చిమ బెంగాల్? నుంచి వచ్చిన వారే ఉన్నారు. వీరంతా జడ్చర్ల, రాజపూర్?, బాలానగర్? అలాగే మహబూబ్?నగర్?

మిగతా 3లో..

# నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

- ఉపాధి కోల్పోతున్న లక్షలాది నేత కార్మికులు!

**టీ మీడియా, జూలై 13, ఢిల్లీ బ్యూరో :**



ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వారణాసిలోని బనారసీ పట్టు చీరల పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది బనారసీ చీరల్ని కొనుగోలు చేస్తున్నప్పటికీ వాటిని నేసే నేత కార్మికుల జీవితాలు మాత్రం దయనీయంగా మారాయి. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో నేతన్నల బతుకులు మాత్రం ఛిద్రమవుతున్నాయి. ఈ రంగంలో నకిలీ బనారసీ చీరల మార్కెట్ విస్తరించడంతో అసలైన బనారస్ చీరలకు డిమాండ్ తగ్గి వేలాది, లక్షలాది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయి. వారణాసి టెక్స్‌టైల్ పరిశ్రమలోని చీకటి కోణాన్ని, నేతన్నల కన్నీటి గాథలు ఈటీవీ భారత్ తీసుకొచ్చింది.వారణాసిలోని సరయ్యా, జలాలిపురా, లోహ్తా, కాటన్ మిల్ వంటి ప్రాంతాలు ఒకప్పుడు బనారసీ చీరల తయారీకి ప్రధాన కేంద్రాలుగా ఉండేవి. వేల సంఖ్యలో పవర్‌లూమ్ యంత్రాలు నిరంతరం పనిచేస్తూ ఉండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పరిశ్రమకు చెందిన వర్గాల అంచనా ప్రకారం సుమారు 50 వేల నుంచి 60 వేల వరకు పవర్‌లూమ్ యంత్రాలు పనిచేయకుండా నిలిచిపోయాయి. దీంతో 4 లక్షల మందికిపైగా నేత కార్మికులు తమ సంప్రదాయ వృత్తిని వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా ఇతర చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

**నకిలీ బనారసీ చీరలే అసలు సమస్య**

ఈటీవీ భారత్ దీనికి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నంలో అసలు కారణం బయటపడింది. అదే బనారసీ చీరల ఫేక్ మార్కెట్. అవును నేత కార్మికులు, వ్యాపార సంఘాల ప్రతినిధుల అభిప్రాయం ప్రకారం పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం నకిలీ బనారసీ చీరల విక్రయమే. సూరత్ సహా ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే నకిలీ చీరలను బనారసీ చీరలుగా చలామణీ చేస్తున్నారు. రూపంలో ఈ నకిలీ చీరలు అసలైన వాటిని పోలి ఉండటంతో వినియోగదారులు తేడా గుర్తించలేక మోసపోతున్నారు. ఇలా మార్కెట్లో నకిలీల హవా పెరగడంతో కష్టపడి నేసిన అసలైన బనారసీ చీరలకు సరైన ధర దక్కడం లేదు.

**పెరిగిన ఖర్చులు- తగ్గిన ఆదాయం**

నకిలీ చీరల ముప్పుతో పాటు విద్యుత్ ఛార్జీలు, ముడి సరుకుల ధరలు పెరగడం కూడా నేత కార్మికుల్ని కోలుకోకుండా దెబ్బతీస్తోంది. ఒకప్పుడు చీరలు నేస్తూ కుటుంబాల్ని పోషించిన అనేక మంది ఇప్పుడు పొట్టకూటి కోసం ఇతర వృత్తుల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చీరలు నేయడం మానేసి ప్రస్తుతం కిరాణా దుకాణం నడుపుకుంటున్న షంషేర్ మాట్లాడుతూ– '16 నెలల కిందటి వరకు చీరలు నేసేవాడిని. కానీ పని పూర్తిగా తగ్గిపోయింది. రోజుకు రూ. 200 తో కుటుంబాన్ని పోషించడం అసాధ్యంగా మారింది. పిల్లల్ని మంచి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివించేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి బాలేక మదర్సాలో

మిగతా 3లో..



# బ్యాంకు అకౌంట్లు.. పాన్ నంబర్లు ఇవ్వండి..



- **ఎక్సైజ్ శాఖకు ఏసీబీ నోటీసులు**

**టీ మీడియా, జూలై 13, హైదరాబాద్ బ్యూరో :**

ఎక్సైజ్ శాఖలో భారీ కుదుపునకు యాక్షన్ ప్లాన్ సిద్ధమవుతున్నదా? ఆ శాఖలో 2012 తరహా దాడులకు ఏసీబీ వ్యూహ రచన చేస్తున్నదా? సబ్ ఆర్డినేట్లే 'కలెక్షన్ ఏజెంట్లు'గా నెలవారీ మామూళ్లు, అక్రమ వసూళ్ల వ్యవహారంలో ఉన్నతస్థాయి అధికారులకు సర్దుబాటు చేస్తున్నట్టు నిజామాబాద్ రైడింగ్‌లో తేలిందా? ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడమే తరువాయి.. ఏసీబీ దాడులకు దిగనున్నదా? అంటే రాష్ట్రంలో ఏసీబీ దూకుడు చూస్తుంటే 'అవును' అనే సమాధానమే వినిపిస్తున్నది. ఇటీవల నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి ఇండ్లు, కార్యాలయాలపై ఏసీబీ అధికారులు నిర్వహించిన మెరుపుదాడుల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. అయితే, ఈ దాడులు కేవలం ఒక అధికారి అక్రమాస్తుల గుర్తింపుతో ముగిసిపోలేదని, దీని వెనుక ఉన్న భారీ లంచాల నెట్‌వర్క్‌ను ఏసీబీ గుర్తించినట్టు తెలిసింది. అందుకోసం ఏసీబీ ఒక ప్రొఫార్మా తయారు చేసి, దాని ఆధారంగా వివరాలు కావాలని నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖకు లేఖ పంపించింది.

**సబ్ ఆర్డినేట్లే 'కలెక్షన్ ఏజెంట్లు**

సబ్ ఆర్డినేట్లే 'కలెక్షన్ ఏజెంట్లు'గా.. నెలవారీ మామూళ్లు, అక్రమ వసూళ్ల వ్యవహారంలో డీసీ, ఏసీలకు సహకరిస్తున్నట్టు ఏసీబీ నిర్ధారించిందని తెలిసింది. డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లకు వారి కింది స్థాయి ఇన్‌స్పెక్టర్లు క్రమపద్ధతిలో లంచాలు సర్దుబాటు చేస్తున్నట్టు ఏసీబీ గుర్తించిందని చెప్తున్నారు.

ఆదే సిస్టం తెలంగాణలోని ప్రతి జిల్లాల్లో కొనసాగుతున్నదని ఏసీబీ గుర్తించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మద్యం దుకాణాలు, బెల్టు షాప్‌లు, కల్లు దుకాణాల వసూళ్ల వ్యవహారం బహిరంగంగానే జరుగుతున్నదని ?రఏసీబీ గుర్తించినట్టు సమాచారం. ఏ దుకాణం నుంచి నెలలో ఎంత వసూలైం ది? ఏ స్థాయి అధికారికి ఎంతెంత ముట్టజెప్పారు? ఎక్సైజ్ సీఐ ఎంత దగ్గర పెట్టుకున్నా రు? ఎస్ఐ, కానిస్టేబుళ్లకు ఎంత చొప్పున ఇ చ్చారు? తదితర వివరాల కోసం ప్రత్యేక రికార్డును మెయింటెన్ చేస్తున్నట్టు ఏసీబీ గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పద్దుల డైరీ కొనసాగిస్తున్నారని ఏసీబీ నిర్ధారించింది. ఆదా యం అమితంగా ఉండటంతో కొందరు అధికారులు రెండు, మూడు కీలక పోస్టులకు ఇన్‌చార్జులుగా పోస్టింగ్‌లు తీసుకొన్నారని ఏసీబీ గుర్తించింది. ఆయా పోస్టింగ్‌లు ఎవరెవరు తీసుకొన్నారు? పదేండ్లలో ఎన్ని ఆస్తులు కొనుగోలు చేశారనే వివరాలు ఇప్పటికే ఏసీబీ పూర్తిచేసినట్టు తెలిసింది. ప్రధానంగా నలుగురు కీలక అధికారులను లక్ష్యంగా చేసుకొని వివరాలు సేకరించినట్టు చెప్తున్నారు. ఇటీవల డీసీలు, ఏసీలుగా బదిలీ అయిన అధికారులు ప్రస్తుతం ఎక్కడ పని చేస్తున్నారు? గతంలో ఎక్కడ పని చేశారు? తదితర వివరాలు కూడా సేకరించినట్టు సమాచారం.

**బ్యాంకు ఖాతాలు, పాన్ నంబర్ల వేట**

మల్లారెడ్డి కేసు దర్యాప్తులో భాగంగా జారీ అయిన తాజా అధికారిక నోటీసు ప్రకారం, నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల ఆర్థిక జాతకాలను ఏసీబీ సేకరిస్తున్నది. 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత–2023' లోని సెక్షన్ 94/179 కింద జారీ చేసిన ఈ నోటీసులో కేవలం అధికారుల వివరాలే కాకుండా, వారి సమీప బంధువులు, కుటుంబసభ్యుల వివరాలు, వారి పాన్ నంబర్లు, బ్యాంకు అకౌంట్‌లు, బ్రాంచ్ వివరాలను అత్యవసరంగా సమర్పించాలని ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాతోపాటు వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో గతంలో పనిచేసిన పాత అధికారుల కదలికలు, వారి ఆస్తుల బదిలీలపై ఏసీబీ గట్టి నిఘా పెట్టినట్టు చెప్తున్నారు.

**2012 నాటి సంచలనం పునరావృతమా?**

గత సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తనకు ప్రత్యామ్నాయం అనుకున్న మంత్రులకు ముకుతా డు వేయడానికి ఎక్సైజ్ శాఖను టార్గెట్ చేశా రు. ఏసీబీని ఆశ్రయించి ఊపిరి సలపని దాడు లు చేయించారు. ఈ దాడుల్లో దాదాపు 75% ఎక్సైజ్ అధికారులపై అవినీతి కేసులు నమోదయ్యాయి. అప్పట్లో కింగ్‌పిన్‌గా ఉన్న బొత్స స త్యనారాయణ, మోపిదేవి వెంకటరమణతోపా టు మరికొందరు నేతలు సైలెంట్ అయిపోయారు. తాజాగా అదే తరహాలో దాడులకు రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయంగా తెలిసిం ది. ఏసీబీ నోటీసులు, అకౌంట్ల తనిఖీల ప ర్వం చూస్తుంటే, ఎక్సైజ్ శాఖలో పాత సిండికే ట్ తరహా మూలాలను ఏసీబీ పూర్తిగా గుర్తించే పనిలో పడినట్టు తెలుస్తున్నది.

## పట్ట పగలు వీధి లైట్లు పట్టని మున్సిపల్ విభాగం

**టీ మీడియా, జులై 13, పెబ్బేరు**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం రోడ్డు లో పట్ట పగలు వీధి దీపాలు సమయ పాలన లేకుండా వెలుగుతున్నాయి అసలే కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నా ప్రజలు సంబంధిత మున్సిపల్ చైర్మన్ కమిషనర్ లు పట్టించుకోవాలని ప్రజల అభిప్రాయం వ్యక్త పరిచారు.

## వరుణుడి రాక కోసం శివునికి సహస్ర ఘటాభిషేకం

**టీ మీడియా, జులై 13, పెబ్బేరు :**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా శివ లింగ సహస్ర ఘటాభిషేకం సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు బాగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని అలాగే సమస్త జీవకోటి కష్టాలు తొలగిపోవాలని కాంక్షిస్తూ శివాలయంలో శివలింగానికి విశేష సహస్ర ఘటాభిషేక పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు హిందూ జాగృతం రైతు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ విశేష పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ లోకకల్యాణార్థం హిందూ జాగృతం రైతు కమిటీ ప్రతినిధులు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు పడాలని అన్నదాతల ఇళ్లు ధాన్యంతో కళకళలాడాలని ఆ పరమశివుడిని వేడుకున్నట్లు తెలిపారు రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది సమస్త జీవకోటి సంక్షేమం కోసం శివునికి నిర్వహించిన ఈ సహస్ర ఘటాభిషేకం వల్ల ఈ ప్రాంతానికి శుభం చేకూరుతుందన్నారు ఈ కార్యక్రమంలో హిందూ జాగృతం రైతు కమిటీ నిర్వాహకులు స్థానిక నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం

- **పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్.**

**టీ మీడియా జులై 13. పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి:**




సుల్తానాబాద్ లోని మున్సిపల్ చైర్ పర్సన్ఆధ్వర్యంలో పలు వార్డులలో నులిపురుగుల నివారణకై చిన్న పిల్లలకు నట్టలు రాకుండా ఉండడానికి నట్టల మాత్రలు పంపిణీ చేశారు. ఇట్టి. కార్యక్రమంలో. ఏడో వార్డు కౌన్సిలర్ వరప్రదీప్ మరియు మూడో వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ మరియు ఇతర వార్డులలో ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ అర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, జులై 13 ,పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లో వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండలంలోని సూగూరు బున్యాదిపూర్ రంగాపూర్ గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు ముందుగా పాత సూగూరు గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో పాల్గొని ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు అనంతరం గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని పరమశివుడికి అభిషేకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బి ఎల్ ఏ లు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు తదుపరి రంగాపూర్ గ్రామంలో ఎస్ ఐ అర్ కార్యక్రమాన్ని పరిశీలించి కార్యక్రమం పురోగతిపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ కర్రె స్వామి రాజశేఖర్ ఎల్లారెడ్డి సహదేవుడు వడ్డె రమేష్ మొగులయ్య సర్పంచులు నారమ్మ హేమలత కృష్ణారెడ్డి యాదమ్మ పర్శరాం విజయ్ గౌడ్ వివిధ గ్రామాల ముఖ్య నాయకులు వేణురెడ్డి దేవేందర్ రెడ్డి కాంతారెడ్డి కృష్ణారెడ్డి వెంకటస్వామి గట్టు కృష్ణ హుస్సేన్ హనుమన్న శీను మధు తదితరులు గ్రామ నాయకులు బి ఎల్ ఎ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రోడ్డు భద్రత పై అవగాహన

- **ట్రాఫిక్ సీఐ. శ్రీనివాస్.**

**టీ మీడియా, జులై 13, పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి..**




పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోనిసోమవారం రోజున గాయత్రి డిగ్రీ ఢ పీజీ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు రోడ్డు టాక్స్ పత్రాలు తప్పనిసరి అని మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడ్ చేయకూడదని అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని ముందు వెళు_న్న వాహనాలను ఓవర్ టేక్ చేయకూడదని, ఎడమవైపున ప్రయాణం చేయాలని జీబ్రా క్రాసింగ్, స్కూల్ జోన్లలో మరియు ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలలో పాదాచారులను గమనిస్తూ ప్రయాణం చేయాలని, అదే విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయకూడదని సూచించారు. అమ్మాయిలను ఉద్దేశించి మొబైల్ ఫోన్లలో తెలియని వారితో చాటింగ్ చేయడం ఫొటోస్ సెండ్ చేయడం అలాంటివి చేయకూడదని తెలియని నెంబర్ల నుంచి ఫోన్ కాల్స్ లేదా మెసేజ్ వచ్చినా కూడా షి టీమ్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో విషాదం

- **ఉరేసుకుని సర్పంచ్ జ్యోతి ఆత్మహత్య**

**టీ మీడియా, జూలై 13, నిర్మల్ :**



నిర్మల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. తానూరు మండలం బోరిగావ్ గ్రామ సర్పంచ్ పల్లె జ్యోతి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సర్పంచ్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కాగా, సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులా? కుటుంబ కలహాలా? మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## పాలమూరులో మంత్రుల పర్యటన

**టీ మీడియా, జూలై 13, మహబూబ్‌నగర్ :**



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రవాణా, పర్యాటక రంగాల ఆధునీకరణలో భాగంగా పలు ప్రధాన రహదారుల విస్తరణ మరియు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసేందుకు జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులకు జిల్లా రాజకీయ వేదికపై ఘన స్వాగతం లభించింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఖుషఢ్బ గుప్తా లు రాష్ట్ర మంత్రులను సాదరంగా ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలమూరు జిల్లా సమగ్ర ప్రగతి, మౌలిక వసతుల కల్పనపై మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి సర్కార్ ప్రాధాన్యత -- విప్ యెన్నం**

స్వాగత సత్కారాల అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ భారీగా నిధులను మంజూరు చేస్తోందన్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన అంతర్గత, అంతరాష్ట్ర రహదారుల అనుసంధానతను బలోపేతం చేయడానికి ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసిందని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ లోని ఇద్దరు కీలక మంత్రుల ఉమ్మడి పర్యటనతో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రహదారి విస్తరణ పనులు, పర్యాటక రంగ మౌలిక వసతుల కల్పన పనులకు మరింత వేగం చేకూరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు సంయుక్తంగా స్పందిస్తూ.. పాలమూరు జిల్లాలో ప్రజలకు మెరుగైన శాశ్వత సదుపాయాలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని పర్యాటక ప్రాంతాలకు కనెక్టివిటీని పెంచేలా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. పర్యాటక హబ్‌గా మహబూబ్‌నగర్ ను తీర్చిదిద్దడంతో పాటు, ప్రమాద రహిత కారిడార్ల నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా యుద్ధప్రాతిపదికన నిధులు విడుదల చేసి పనులను పర్యవేక్షిస్తామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి పర్యటన, అభివృద్ధి సమీక్షా కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుషఢ్బ గుప్తా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) డి. జానకి పాల్గొన్నారు. వీరితో పాటు మహబూబ్‌నగర్ నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, ప్రముఖ నాయకులు సాయిబాబా తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రాంతీయ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 62వ వసంతంలోకి భద్రాచలం గోదావరి వారధి

**టీ మీడియా, జూలై 13, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో గోదావరి నదిపై నిర్మించిన ఐకానిక్ వారధి (వంతెన) విజయవంతంగా 61 ఏళ్లను పూర్తి చేసుకుని నేటితో 62వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ చారిత్రాత్మక వంతెన నిర్మాణానికి వెనుక ఒక శోకతప్తమైన గతం దాగి ఉంది. 1957వ సంవత్సరంలో గోదావరి నదిలో జరిగిన ఒక ఘోర పడవ ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన తర్వాత, భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు మరియు స్థానిక ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలనే సంకల్పంతో అప్పటి ప్రభుత్వం ఇక్కడ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 1959లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, ఆరేళ్ల పాటు పటిష్టంగా నిర్మించిన ఈ వారధిని 1965 జులై 13న అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేతుల మీదుగా అత్యంత వైభవంగా ప్రారంభించారు.

**నాలుగు రాష్ట్రాల ఆర్థిక, ఆధ్యాత్మిక బంధానికి వారధి**

కాలపరీక్షను తట్టుకుని ఆరు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా నిలిచిన ఈ గోదావరి వంతెన, నేటికీ దక్షిణ భారత దేశంలోనే అత్యంత కీలకమైన రవాణా మార్గాలలో ఒకటిగా సేవలందిస్తోంది. ఇది కేవలం భద్రాద్రి రాముని చెంతకు చేర్చే ఆధ్యాత్మిక మార్గం మాత్రమే కాదు; తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా వంటి నాలుగు ముఖ్యమైన రాష్ట్రాల మధ్య వ్యాపార, వాణిజ్య మరియు సాంస్కృతిక సంబంధాలను అనుసంధానించే ప్రధాన రవాణా వారధిగా నిలుస్తోంది. ప్రతిరోజూ వేలాది భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మరియు లక్షలాది మంది భక్తులు ఈ వంతెన గుండా సురక్షితంగా ప్రయాణిస్తున్నారు. ఇంజనీరింగ్ అద్భుతానికి నిదర్శనంగా నిలిచిన ఈ వారధి 62వ ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా స్థానికులు మరియు భక్తులు ఈ చారిత్రక నిర్మాణ విశిష్టతను గుర్తుచేసుకుంటున్నారు.

## బకాయిలు చెల్లించకుంటే అద్దె వాహనాలు బంద్

**టీ మీడియా, జూలై 13, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో సేవలందిస్తున్న అద్దె వాహనాల బకాయిలు చెల్లించకుంటే జూలై 15 నుంచి ఆ వాహనాలను బంద్ చేస్తామని తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ నర్సింగ్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో సోమవారం ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రంలో విన్నవించారు.

**18 నెలలుగా నిలిచి బిల్లు**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారిక పనులు, క్షేత్రస్థాయి పరిశీలన కోసం 5000కు పైగా అద్దె వాహనాలు పనిచేస్తున్నాయి. వీటికి సంబంధించిన బిల్లులు 18 నెలలుగా అందించడం లేదని, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్‌లో ఉన్నాయని అసోసియేషన్ నాయకులు వెల్లడించారు. దీంతో బిల్లులు రాకపోవడంతో డీజిల్ ఖర్చులు, డ్రైవర్ల జీతాలు, వాహనాల ఇన్సూరెన్స్, ఈఎంఐలకు వాహన యజమానులు డబ్బులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని, వాహనాలను జప్తు చేసే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 55,000కు పెంచాలిప్రస్తుతం వాహనాలకు జీహెచ్ఎంసీ పరిధిలో నెలకు రూ. 34,000, జిల్లాల హెడ్‌క్వార్టర్స్‌లో రూ. 33,000 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. ఇవి 2017లో నిర్ణయించినవి, ప్రస్తుతం డీజిల్ ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు పెరిగినందున నెలవారీ అద్దెను రూ. 55,000కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నామని, ఐదు వేల వాహనదారుల కుటుంబాలను ఆదుకోవడానికి సీఎం వెంటనే స్పందించి వెంటనే అపాయింట్‌మెంట్ ఇవ్వాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే జూలై 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సేవలను నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతిపత్రం ప్రతులను ఆర్థిక మంత్రి, రవాణా శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రవాణా శాఖ కమిషన్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సమర్పించారు.

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడికి గుండెపోటు..

- **కాజీపేటలో అత్యవసరంగా దింపివేత**

**టీ మీడియా, జూలై 13 , కాజీపేట :**




భవనేశ్వర్ నుంచి ముంబైకి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో రైలును ఆపించి, ప్రయాణికుడిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. రైల్వే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. వైజాగ్‌కు చెందిన పోయాడ వెంకటరమణ(59) లింగంపల్లికి వచ్చేందుకు విశాఖపట్నంలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. రైలు వరంగల్ స్టేషన్ దాటగానే వెంకటరమణ అస్వస్థతకు గురయ్యాడు. తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడుతుండటం గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే రైల్వే సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. రైలు కాజీపేట రైల్వే జంక్షన్‌కు చేరుకోగానే 108 ఈఎంటీ చైతన్య, పైలట్ కుంట రవి హుటాహుటిన రైలు బోగీ దగ్గరకు చేరుకున్నారు. నడవలేని పరిస్థితిలో ఉన్న ప్రయాణికుడిని జాగ్రత్తగా రైలులో నుంచి దించి, అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## సీఈఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**టీ మీడియా, జులై 13, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి:**



పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ) కార్యాలయ సీఈఓ కె. నరేందర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హెడ్‌క్వార్టర్స్‌లో నివసించడం లేదని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు సముద్రాల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, సీఈఓ కె. నరేందర్ జూలై 2023లో పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారని, అప్పటి నుంచి జిల్లా ప్రధాన కార్యాలయ పరిధిలో నివసించకుండా మంచిర్యాల జిల్లాలోని తన స్వగృహం నుంచి ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ ప్రధాన కార్యాలయం (హెడ్‌క్వార్టర్స్) పరిధిలోనే నివసిస్తూ విధులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్/తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ లోని సంబంధిత నిబంధనలు, అలాగే జీవో నెంబర్ 20, ఫైనాన్స్ ఢ ప్లానింగ్ డిపార్ట్మెంట్ , లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హెడ్‌క్వార్టర్స్‌లో నివసించని ఉద్యోగికి ఇంటి అద్దె భత్యం పొందే అర్హత ఉండదని పేర్కొంటూ, గత మూడు సంవత్సరాలుగా పొందిన హెచ్ఆర్ఏ మొత్తాన్ని రికవరీ చేయాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఫిర్యాదుదారు కోరారు.

## సమస్యల పై నేరుగా ప్రజల వద్దకు

**టీ మీడియా, జులై 13, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి.**



నేనున్నానంటూ, అన్ని వర్గాల ప్రజల కోసం, సమస్యల పైన నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి వారి యొక్క సమస్యలకు అండగా ఉంటూ ఆర్థిక సాయం చేస్తూ, నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేసి, ప్రజలే నా దేవుళ్ళని, ముందుండి నడిపించే వ్యక్తి అని సందీప్ అన్నారు. రాబోయే రోజుల్లోపార్లమెంట్ ఎన్నికల్లో నాపై దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని , పెద్దపల్లి పార్లమెంటు ప్రజలకు పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బిజెపి నాయకులు

**టీ మీడియా ,జులై 13 ,అమరచింత:**




వనపర్తి జిల్లా అమరచింత మండలం చేనేత సహకార సంఘం ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి, గెలిచిన అభ్యర్థులకు ఘనంగా సన్మానిస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,అమరచింత చేనేత కార్మికుల సహకార సంఘం ఎలక్షన్లో అమరచింత పార్టీ బలపర్చిన పానెల్ ఘనవిజయం సాధించడంతో ఈరోజు ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా పార్టీ తరపున ముఖ్య అతిథిగా హాజరైన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,వారినీ సత్కరించడం జరిగింది, అదేవిధంగా సీనియర్ నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, నరాల నారాయణ, మంగ అంజి, ఉగ్ర నరసింహ, సత్యనారాయణ, వీరన్న గౌడ్, టైలర్ నరసింహ, హనుమంత్ రెడ్డి, బీజేవైఎం నాయకులు, మంగ హరికృష్ణ ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## చేనేత సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక

**టీ మీడియా, జులై 13 ,అమరచింత:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో మన జరిగిన చేనేత సహకార సంఘ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు తొమ్మిది మందికి గాను 9 మంది గెలిచారు. ఈరోజు నూతన కార్యవర్గ ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా తిరుమల రఘురాం, ఎన్నికయ్యారు . అధ్యక్షుడు రఘురాం మాట్లాడుతూ చేనేత కార్మికులకు అవసరమైన సంక్షేమ ఫలాలు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, చేనేత కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, వివిధ కార్యక్రమాలు అభివృద్ధి ద్వారా చేనేత కార్మికుల అందరి లాభం చేకూరేలా చూస్తానని, మా ప్యానల్ కి ఓటు వేసిన అందరికీ పేరుపేరు నా కృతజ్ఞతలు తెలిపారు.

## 'పిటిషన్‌లో లోపాలున్నాయి - విచారణ కుదరదు

- **తెలంగాణ అభ్యర్థనను నిరాకరించిన సుప్రీంకోర్టు**

**టీ మీడియా, జూలై 13, హైదరాబాద్ బ్యూరో :**



పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం అంశాలపై తెలంగాణ ప్రభుత్వం పిటిషన్?పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం తెలిపింది.

**పిటిషన్‌లో 15 మంది ప్రతివాదులు**

లోపాలు సరిదిద్దే వరకు ఈ పిటిషన్?పై విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను నిరాకరిస్తున్నట్లు పేర్కొంది. ఈ పిటిషన్?లో 15 మంది ప్రతివాదులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలుపగా లోపాలు సరిదిద్దాక, మిగతా అంశాలు పరిశీలిస్తామని న్యాయస్థానం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా ప్రతివాదులకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్థి

**టీ మీడియా, జులై 13,ఖమ్మం:**



ప్రపంచ వ్యాప్తంగా ఘనతను సాధించిన వ్యక్తులు, విశేషాలను ప్రచురించే ప్రఖ్యాత పుస్తకం గిన్నీస్ వరల్డ్ రికార్డులో తమ కళాశాల ఈ.ఈ.ఈ., తృతీయ సంవత్సర విద్యార్థి గడ్డం భూపతి స్థానం సాధించినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల హైదరాబాదులో విషన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జె.ఆర్. ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ సంయుక్తంగా 1,212 సభ్యులతో కూడిన అతి పెద్ద ప్రదర్శన లో భాగంగా ఈ ఘనతను సాధించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. సుమారు 40 నిమిషాల నిడివిగల కటాస్ ప్రదర్శనను కేవలం 20 నిమిషాలలోనే తమ విద్యార్థి భూపతి ప్రదర్శించి పూర్తి చేసినందుకు గానుప్రముఖుల ప్రశంసలను అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. భూపతి తండ్రి గడ్డం ఉపేందర్ కరాటే మాస్టర్ అని, పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి భూపతి నిరూపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఘనతను సాధించిన విద్యార్థి భూపతిని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఈ.ఈ.ఈ. విభాగఅధిపతి డా॥ టి. చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతి

- **కొత్తూరు సమీపంలో మృతదేహం గుర్తించిన పోలీసులు**

**టీ మీడియా, జూలై 13, రంగారెడ్డి :**





రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో తన భార్య, పిల్లలతో సహా ఆరుగురిని అత్యంత కిరాతకంగా గొంతు కోసి దారుణంగా హత్య చేసిన ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ అంతమయ్యాడు. హత్యానంతరం పరారీలో ఉన్న నిందితుడు.. కొత్తూరు సమీపంలో శవమై తేలాడు. అతను ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఆరుగురి ప్రాణాలు తీసిన కిరాతకుడు చివరకు తానూ ప్రాణాలు తీసుకోవడంతో ఈ ఘోర కలికలం సరికొత్త మలుపు తిరిగింది.కన్నబిడ్డలు, భార్య అని కూడా చూడకుండా రాక్షసంగా ప్రవర్తించిన రాజ్‌కుమార్ కోసం పోలీసులు శుక్రవారం రాత్రి నుండి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, సోమవారం కొత్తూరు పరిసర ప్రాంతాల్లో ఒక వ్యక్తి మృతదేహం పడి ఉందన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించగా అది షాబాద్ నిందితుడు రాజ్‌కుమార్‌దేనని నిర్ధారణ అయ్యింది. హత్యలు చేసిన అనంతరం పోలీసులకు దొరకననే భయంతోనో లేదా పశ్చాత్తాపంతోనో అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ జరుపుతున్నారు.

**వ్యసనాలు, విడాకుల గొడవే దారుణానికి కారణం!**

పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. డ్రైవర్‌గా పనిచేసే రాజ్‌కుమార్ జూదం, బెట్టింగులు, మద్యానికి బానిసయ్యాడు. ఈ జల్సాల కారణంగా దాదాపు రూ.2 కోట్ల వరకు అప్పులు చేశాడు. తల్లిదండ్రుల పొలాన్ని కూడా అమ్మి సొమ్ము చేసుకున్నాడు. నిత్యం తాగి వచ్చి వేధిస్తుండటంతో భరించలేకపోయిన అతని భార్య సరిత.. విడాకులు ఇవ్వాలని గట్టిగా కోరింది. తన విచ్చలవిడి జీవితానికి భార్య అడ్డంకిగా మారిందని, విడాకులు అడిగిందనే కక్షతో శుక్రవారం రాత్రి భార్య సరిత, ఇద్దరు పిల్లలతో సహా మొత్తం ఆరుగురిని అత్యంత అమానుషంగా గొంతు కోసి చంపేశాడు. తాజాగా నిందితుడి మృతదేహం లభ్యం కావడంతో షాబాద్ డబుల్ ట్రైలర్ మర్డర్ మిస్టరీలో ప్రధాన నిందితుడి అధ్యాయం ముగిసినట్లయింది.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- **టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి**

**టీ మీడియా, జులై 13, పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి:**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలోజర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుట కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ప్లాకారులతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి మాట్లాడుతూజిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు . హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాగర్, షాబీర్ పాషా, పూసాల రవి, గౌడ సతీష్ కుమార్, సంపత్ కుమార్, సొత్కు రమేష్ నల్లూరి లింగన్న, శంకరయ్య, నరేష్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటి మరమ్మత్తు లేవి..?

**టీ మీడియా జులై 13, టేక్మాల్ :**



టేక్మాల్ మండల పరిధిలోని గత 15 రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగు నీటి కొరత ఉన్నందున్న త్రాగు నీటి కోసం పలు గ్రామాల్లో ప్రజలు గత 15 రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో తమ సొంత వ్యవసాయ క్షేత్రాలలోని బోరు వద్ద రాత్రింబవలు నీటిని తెచ్చుకోవడం జరుగుతోంది. ఈనెల 6వ తేదిన టేక్మాల్ నుండి ఎల్లుపేట్ మీదగా ఉన్న మిషన్ భగీరథ పైపు లైన్ వెల్లుగొండ గ్రామ మొక్క చెరువు శివారు వద్ద పైప్ పగిలి సుమారు 8 గ్రామాల ప్రజలకు నీటి సమస్య ఏర్పడింది. స్థానిక ప్రజలు అధికారులకు ఇట్టి విషయాన్ని తెలుపగా లీకేజీలను వారం రోజుల్లో బాగు చేయిస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు అధికారులు మాత్రం నిమ్మకు నీరుఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఓ పక్క జిల్లా కేంద్రంలోని ఉన్నత అధికారులు మిషన్ భగీరథ నీటి సమస్యలు ఏ ఒక్క గ్రామంలో రాకుండా మండల స్థాయి అధికారులు చూసుకోవాలని స్వయంగా జిల్లా కలెక్టర్ తెలుపగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఓ యువకుడు మిషన్ భగీరథ అధికారులకు పైప్ లైన్లీకేజీ వీడియోలు ఫోటోలు పెట్టి ఫోన్ చేయగా నీటి కొరతను త్వరలో తీరుస్తామని చెప్పడం జరిగింది కానీ ఇప్పటివరకు లీకేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాలలో నీటి సమస్య ఏ విధంగా తీరుస్తారో వేచి చూడాల్సిందే.

## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- **ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**టీ మీడియా, జులై 13, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి:**



విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అన్నారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట, మారేడు గొండ, మూలసాల, గుర్రంపల్లి గ్రామాల్లో డిఎంఎఫ్ టి నిధులు రూ.1.18 కోట్ల వ్యయం తో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, రిపేర్లు, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5.70 కోట్ల నిధులు స్కూళ్లలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి మంజూరు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతోందని , నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో...సర్పంచులు..మేడగొని శ్రీనివాస్, గుర్రం దేవేందర్ నారాయణ, సంపత్,కనపర్తి సంపత్ రావు కాంగ్రెస్ నాయకులు కటుకురి సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, బండారి రామ్మూర్తి,మండల సత్యనారాయణ రెడ్డి, అర్కుటి సంతోష్ ఆడెపు వెంకటేశం,గన్నమనేని తిరుపతిరావు, యనగందుల ప్రదీప్, ముత్యాల నరేష్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్,,రాజేశం, జూపాక శ్వేత, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మౌనం వీడాలి

- **రాజ్యాధికార పార్టీ నాయకులు వినవేర స్వామి**

**టీ మీడియా, జులై 13, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**



పెద్ద కల్వల – బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పెద్ద కల్వల, పెద్ద బొంకూరు పెద్దగ్గుల గ్రామాల పరిధిలో రీ-సర్వే పేరుతో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కోవడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ జీవనాధారమైన భూములను కాపాడుకోవడానికి గత 25 రోజులుగా రైతులు ఎండనక, వాననక పొలాల వద్దే టెంట్లు వేసుకుని నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం, స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆ పార్టీ నాయకులు వినవేర స్వామి మండిపడ్డారు. ఎమ్మెల్యే తీన్మార్ మల్లన్న జారీ చేసిన ప్రజా ప్రకటనకు విరుద్ధంగా రైతుల అనుమతి లేకుండా జిల్లా కలెక్టరుకు అందజేశారు. కార్పొరేట్ శక్తుల కోసం పాత రూటును మార్చి, ఇప్పుడు రీ-సర్వే పేరుతో పేద రైతుల భూముల్లోకి అధికారులను పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే రెండుసార్లు అధికారుల సర్వేకు రాగా రైతులు ప్రాణాలకు తెగించి అడ్డుకున్న విషయాన్ని గుర్తుచేశారు. తమ భూముల కోసం దాదాపు 25 రోజులుగా రైతులు దీక్షలు చేస్తుంటే.. ఓట్లేయించుకుని గెలిచిన స్థానిక శాసనసభ్యులు, ఇంతవరకు కనీసం స్పందించకపోవడం, మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా రైతుల సంఘాలతో కూడిన ఒక 'బహిరంగ లేఖ'ను ఎమ్మెల్యేకు విడుదల చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఎమ్మెల్యే తక్షణమే ఈ రీ-సర్వేను నిలిపివేయిస్తున్నట్లు స్పష్టమైన బహిరంగ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కల్వల, పెద్ద బొంకూరు, పెద్దగ్గుల గ్రామాలకు చెందిన రైతులు, ఉపాధి పాల్గొన్నారు.

# ధవళేశ్వరం బ్యారేజీకి 117 కొత్త గేట్లు

## సీఎం చంద్రబాబు

**టీ మీడియా, జూలై 13, గోదావరి :**

గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారిందంటే కాటన్ చొరవే అని సీఎం చంద్రబాబు అన్నారు. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినా, కాటన్ దొర విగ్రహాలు పెట్టి గౌరవించుకుంటున్నామన్నారు. మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి టీడీపీ ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు.



**గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారింది**

అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారిందంటే కాటన్ చొరవే. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినా, కాటన్ దొర విగ్రహాలు పెట్టి గౌరవించుకుంటున్నాం. నాడు బ్యారేజీ నూతన నిర్మాణానికి మిత్ర కమిటీ సిఫారసు చేసింది. 1970 నుంచి 1980 వరకు నూతన బ్యారేజ్ నిర్మించారు. నాడు నూతన బ్యారేజ్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారు. 10 లక్షల 13 వేల ఎకరాలకు సాగునీరు అందించిన పరిస్థితి. 32 లక్షల క్యూసెక్కుల వరద తట్టుకునేలా నిర్మాణం జరిగింది. 50 ఏళ్లు అయ్యాక గేట్లు, మోటార్లు, ఎలక్ట్రిక్ వ్యవస్థ దెబ్బతింది. 2014లో రూ.32 కోట్లతో 194 గేట్లలో 64 గేట్ల మరమ్మతులు చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వం గేట్లు మార్చడం కాదు, కొట్టుకుపోయినా పట్టించుకోలేదు.పోలవరాన్ని ఏపీ జీవనాడిగా భావించి 72 శాతం పనులు పూర్తి చేశాం. ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021కి పోలవరం పూర్తయ్యేది. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు తీసుకెళ్లాం. కృష్ణా డెల్టా నుంచి శ్రీశైలంలో నిల్వ చేసి రాయలసీమకు ఇచ్చాం. ఒక్క నిర్ణయంతో రాయలసీమ దశ, దిశ మారిపోయింది, కియా మోటార్స్ వచ్చింది. దయా ఫ్రం వాల్‌ను కాపాడలేక గోదావరి పాల్జేశారు. వచ్చే మార్చిలోపు పనులు పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. రెండేళ్లలో సాగునీటి కోసం రూ.24 వేల కోట్లు ఖర్చుపెట్టాం. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతే మరమ్మతులు చేశాం. గోదావరి పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత మాది" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రూ.10 వేలకు ఆశపడి రాజ్‌కుమార్‌ను వదిలేశారు

- **విస్తుగొలుపుతున్న షాబాద్ పోలీసుల తీరు**

**టీ మీడియా, జూలై 13, హైదరాబాద్ బ్యూరో :**



షాబాద్?లో వరుస 6 హత్యల ఘటన రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని షేక్ చేస్తోంది. అయితే ఈ కేసులో నిందితుడైన రాజ్?కుమార్? పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాజ్‌కుమార్ నుంచి షాబాద్ పోలీసులు లంచం తీసుకుని ఉదాసీనంగా (చూసీచూడనట్లు) వ్యవహరించారని అధికారుల విచారణలో వెల్లడైంది.షాబాద్ పోలీస్?? స్టేషన్ నిర్వహణలోనూ పలు లొసుగులు ఉన్నట్లు తేటతెల్లమైంది. ఈ క్రమంలో షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డికి ఉన్నతాధికారులు ఛార్జ్ మెమో ఇవ్వడంతో పాటు ఎస్సై రమేశ్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. మే 16న మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో రాజ్‌కుమార్‌పై పోక్సో కేసు నమోదైంది. నిందితుడి తరఫు వ్యక్తుల నుంచి ఓ ఎస్సై రూ.10 వేలు తీసుకుని దర్యాప్తును వదిలేసినట్లు సమాచారం. అనంతరం నిందితుడు కోర్టును ఆశ్రయించగా, జూన్ 12వ తేదీన ముందస్తు బెయిల్ మంజూరు అయింది.

**పోలీసుల స్వార్థ ప్రయోజనాలు**

షాబాద్ స్టేషన్‌లో ఓ ఎస్సై రూ.20 లక్షల పెట్టుబడితో సమీపంలోని ఓ గ్రామంలో పందెం కోళ్ల ఫారం నిర్వహించినట్లు వెలుగు చూసింది. గతంలో ఓ కేసులో మొయినాబాద్ పోలీసులు పందెం కోళ్లను స్వాధీనం చేసుకోగా వాటిని తనకు ఇచ్చి వాటి స్థానంలో తన ఫారంలోని కోళ్లను తీసుకోవాలని ప్రలోభ పెట్టినట్లు సమాచారం. ఇక్కడి ఎస్సైలు అనేకసార్లు ఉన్నతాధికారుల ఆదేశాల్ని బేఖాతరు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడినట్ల తెలుస్తోంది. ఒక హెడ్ కానిస్టేబుల్ నిత్యం మద్యం మత్తులోనే డ్యూటీకి వస్తున్నాడని అధికారులు గుర్తించారు. ఒక ఏఎస్సై స్టేషన్‌లో అన్నీ తానై వ్యవహరిస్తున్నా, ఆపై ర్యాంకు అధికారులు ఎస్సైలు, సీఐ పట్టించుకోవడం లేదని వెల్లడైంది. తాజాగా సస్పెన్షన్‌కు గురైన ఎస్సై రమేశ్ పనితీరు బాగోలేదని గతంలోనే అధికారులు గుర్తించి బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు రిపోర్టు సమర్పించినట్లు తెలిసింది.

**ముఖ్యమంత్రి ఆరా**

షాబాద్ ఆరు హత్యల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి రిపోర్టు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. పోలీసులకు సమాంతరంగా విచారణ జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఆర్డీవో పార్థసింహా రెడ్డి వివరాలు సేకరిస్తున్నారు. పోక్సో కేసు నమోదైన తర్వాత చట్ట ప్రకారం దర్యాప్తు ఎలా చేయాలి? వాస్తవానికి ఏం జరిగింది? ఇందులో నిర్లక్ష్యం ఎవరిది? తదితర అన్ని విషయాలపై ఆరా తీస్తున్నారు. రాజ్‌కుమార్ గ్రామంలోకి వస్తే తామే పట్టుకుని పోలీసులకు అప్పగిస్తామని సొంతూరు షాబాద్ మండలంలోని దైవాలగూడ గ్రామస్థులు తీర్మానం చేశారు. నిందితుడిపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రగులుతోంది.

**సీసీ కెమెరాలో నిందితుడి దృశ్యాలు**

ఇదిలా ఉండగా, నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసుల వేట ముమ్మరంగా సాగుతోంది. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో చివరిసారి నిందితుడి కదలికలను గుర్తించిన పోలీసులకు ఆతర్వాత ఆచూకీ చిక్కడంలేదు. ఆత్మహత్య చేసుకోవడానికి రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకు ఎదురుగా వెళ్లినట్లు గుర్తించారు. పట్టాల మీద కొద్దిసేపు నిలబడి రైలుదగ్గరికి రాగానే పక్కకు తప్పుకున్నాడు. అందుకు సంబంధించి దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

**అద్దెకు కారు, తుప్పుపట్టిన కత్తితో**

హత్యకు ఉపయోగించిన కత్తిని హైదరాబాద్ లేదా షాద్‌నగర్‌లో కొనుగోలు చేసి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే ఆ కత్తికి కొంతతుప్పు ఉన్నట్లు క్లూస్ టీమ్ గుర్తించింది. క్షణికావేశంలోనైతే అందుబాటులో ఉన్న కత్తితో ఘాతుకానికి పాల్పడి తన కారులో పరారయ్యేవాడు. అద్దె కారు, షాబాద్ సమీప ప్రాంతాల్లో దొరకని కత్తి వినియోగించడం, ఫోన్‌ను వెంటనే స్విచాఫ్ చేయడం ఆధారంగా నిందితుడు పథకం ప్రకారం అంతా చేసినట్లుగా పోలీసులు నిర్ధరణకు వచ్చారు.

## సింగరేణి కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి

- **రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**టీ మీడియా, జూలై 13, ఖమ్మం:**



తెలంగాణ కొంగు బంగారం సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అడ్డుకున్నారని పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రధాని నరేంద్రమోడీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని,ఆయనతో పాటు బీజేపీ నేతలు రాష్ట్ర ఏర్పాటును పలుమార్లు అవహేళన చేస్తూ మాట్లాడారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ సోమవారం సాయంత్రం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితర నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.సింగరేణి బొగ్గు గనుల్లో తెలంగాణ 51, కేంద్ర ప్రభుత్వం 49 శాతం వాటాలు కలిగి ఉన్నాయన్నారు.దేశంలోని ఎయిర్ పోర్టులు,ఇతర గనులను ప్రైవేట్ వారికి కట్టబెట్టే కుట్ర జరిగినప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం కొత్తగూడెంలో బీఆర్ఎస్, బొగ్గు గని కార్మిక సంఘం నాయకత్వాన పెద్ద ఎత్తున ధర్నాకు దిగి అడ్డుకున్న సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కార్మికుల పోరాట ఫలితంగానే తాడిచర్ల -2 గనిని సింగరేణికి అప్పగించడం జరిగినది తప్ప కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దాయాదాక్షిణ్యాలపై కాదన్నారు.తెలంగాణ బిడ్డగా సింగరేణి సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేయాల్సిందిగా కిషన్ రెడ్డిని బొగ్గు శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను పలుమార్లు కలిసి కోరడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు సింగరేణి సంస్థ నష్టాల బాటలో ఉండగా, కేసీఆర్ దానిని 2023 డిసెంబర్ నాటికి 3200 కోట్ల లాభాలతో అప్పగించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి 16000 మంది యువకులకు ఉద్యోగాలిస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్థంలేని కారణాలు చూపి అడ్డుకోవడం శోచనీయమన్నారు.సింగరేణిలో చోటుచేసుకున్న కుంభకోణాలపై మాజీ మంత్రులు కే.టీ.రామారావు, హరీష్ రావులు కిషన్ రెడ్డికి లేఖలు రాస్తే సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు ఇప్పటివరకు 5 సార్లు వచ్చారని,ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా తిట్ల పురాణంతో కాలం వెళ్లదీసి వెనుదిరిగారని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి తప్పిదాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీయకుండా ప్రధాన ప్రతిపక్షంపై విమర్శలు గుప్పిస్తుండడం తీవ్ర అభ్యంతరకరమని, వారిద్దరూ లోపాయికారి ఒప్పందాలతో ముందుకు సాగుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.సత్తుపల్లి,కోయగూడెం,శ్రావణపల్లి, కళ్యాణ ఖని తదితర గనులను సింగరేణి సంస్థకు అప్పగించాల్సిందిగా,కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాల్సిందిగా,ఆదాయపు చెల్లింపు నుంచి కార్మికులను విముక్తి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని,కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రచురించిన "రేవంత్ రెడ్డి మా రక్తం ఎంత కావాలో తీసుకో-కాళేశ్వరం నీళ్లను మాత్రం మన పంట పొలాలకి వ్వు"అనే పోస్టర్లను ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు తదితర నాయకులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నాగరాజు,లక్కినేని సురేందర్, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ లైన్ రోడ్డు ప్రారంభించిన మంత్రులు

**టీ మీడియా, జులై 13 ,మక్తల్:**



మక్తల్ నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు తో పాటు స్థానిక మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, విచ్చేసిన ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి ,వీర్లపల్లి శంకర్. 237 కోట్లతో నారాయణపేట రోడ్డు పనులను ప్రారంభించి, అనంతరం ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అందరికీ మక్తల్ టౌన్ కాంగ్రెస్ తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు మంత్రి శ్రీహరి. ముఖ్యంగా తిప్పురాజ్ పల్లి నుంచి మక్తల్ పట్టణం వరకు వేలాది సంఖ్యలో మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు... బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, సామాన్య ప్రజలు.. అందరం పెద్ద ఎత్తున టోల్గేట్ వద్ద మంత్రివర్యులకు ఘన స్వాగతం తెలిపి... నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులను కేటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులోనూ రాబోయే రోజుల్లో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో సైతం ఇలాగే పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## క్రీడాకారులకు అండగా ఉంటా

**టీ మీడియా ,జులై 13 ,ఆత్మకూర్ :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో జాతర మైదాన్ గ్రౌండ్లో వాలీబాల్ కోర్టుకు నాలుగు డే లైట్లు అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి,ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వాలీబాల్ గ్రౌండ్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో నాలుగు 240 వాట్స్ డే లైట్లు వాలీబాల్ కోచ్ ఖాదర్, టీం కి అందజేశారు. క్రీడాలకి తన వంతు ఎప్పుడు సాయం చేస్తూ ఉంటాను కేంద్ర ప్రభుత్వం కూడా ఖేలో ఇండియా ద్వారా గ్రామీణ యువతని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, సీనియర్ బిజెపి నాయకులు జిందె శ్రీనివాసులు,ఆంజనేయులు ముదిరాజ్, కే ఆనంద్, పట్టణ అధ్యక్షుడు సురేష్ ,పుల్లరి రమేష్ ,అశోక్ భూపాల్ రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ సుమంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## విరాళాల చోరీపై నివేదిక సమర్పించండి'

(మొదటిపేజీ తరువాయి...)

సమర్పిస్తామని కోర్టుకు వివరించారు. అయితే, ఆ నివేదిక ప్రతిని తమకు కూడా ఇవ్వాలని పిటిషనర్లు కోరగా, ఆ అభ్యర్థనకు వ్యతిరేకంగా మెహతా వాదించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, "మీకు చట్టం తెలుసు. ఎలాగైనా వారు ఆ రిపోర్ట్‌ను చూస్తారు" అని స్పష్టం చేసింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు జారీ చేసిన నోటీసులను మెహతా స్వీకరించారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 20కు వాయిదా వేసింది.రామాలయంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో గత 13న ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే దర్యాప్తు చేపట్టగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లెక్కింపు సమయంలో పర్యవేక్షణ లోపాలను సిట్ గుర్తించింది. అనంతరం పలు అరెస్టులు చోటుచేసుకోవడంతో శ్రీరామ జన్మభూమి ట్రస్టు ప్రధాన కార్యదర్శి పదవికి చంపత్ రాయ్ రాజీనామా చేశారు. అయితే, తనపై వస్తోన్న ఆరోపణలు నిరాధారమని ఆయన పేర్కొన్నారు.

## మత్తుకు అలవాటు పడి - విక్రయదారుల అవతారం

(మొదటిపేజీ తరువాయి...)

ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పని చేస్తున్నారు. మొత్తం 50 నుంచి 70 వేల వరకు ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. ఈ కార్మికులు సమీప పట్టణాలు, గ్రామాల్లో అద్దెకు ఉంటున్నారు. అయితే వీరు మొదట గంజాయికి అలవాటు పడి, ఆ తర్వాత విక్రేతలుగా అవతారమెత్తుతున్నారు.

**5 మండలాల్లో 18 కేసులు**

బాలానగర్ ప్రాంతంలో గత ఆరు నెలల్లో రెండు కేసులు నమోదయ్యాయి. దీంట్లో 3.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు సందర్భాల్లోనూ బిహార్‌కు చెందిన వ్యక్తులే పట్టుబడ్డారు.రాజాపూర్? మండలం ముదిరెడ్డిపల్లిలో బిహార్?కు చెందిన కార్మికుడు గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. అతని దగ్గర కిలోకు పైగా సరకు స్వాధీనం చేసుకున్నారు. రాజాపూర్?లోనే ఒడిశాకు చెందిన మరో కార్మికుడిని అదుపులోకి తీసుకున్నారు.జడ్చర్లలో గడిచిన ఆరు నెలల్లో 6 గంజాయి కేసులు నమోదు అయ్యాయి. దాంట్లో 7.80 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీటిలో నాలుగు కేసుల్లో పట్టుబడ్డ నిందితులు ఇతర రాష్ట్రాల వారిగా గుర్తించారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, రాజాపూర్ మండలాల్లో ఆర్నెళ్లలో 18 కేసులు నమోదయ్యాయి.

**ప్రత్యేక బృందాలతో తనిఖీలు**

పారిశ్రామిక ప్రాంతాల్లో తరచూ తనిఖీలు చేపడుతున్నామని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు.

## నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

(మొదటిపేజీ తరువాయి...)

చదివించాల్సి వస్తోంది. అందుకే ఈ వృత్తిని వదిలేయాల్సి వచ్చింది.' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**80 శాతం వ్యాపారంపై ప్రభావం**

నకిలీ చీరల కారణంగా సంప్రదాయ బనారసీ చీరల ప్రతిష్ఠ దెబ్బతింటోందన్నారు బనారసీ చీరల వ్యాపారి రాకేష్. వారణాసికి వచ్చే పర్యటకులు షాపుల్లో కనిపించే ప్రతి చీరను అసలైన బనారసీ చీరగానే భావించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో వినియోగదారులు మోసపోతుండగా, ఒరిజినల్ చీరల వ్యాపారం దాదాపు 80 శాతం వరకు ప్రభావితమైందన్నారు. ఇండియన్ వీవర్స్ సెల్ అండ్ కో ఆపరేషన్ ప్రతినిధి శైలేష్ ప్రతాప్ సింగ్ వివరాల ప్రకారం- రోజూ 10 నుంచి 15 లారీల నకిలీ బనారసీ చీరలు వారణాసికి చేరుతున్నాయి. వీటిని ఆటో డ్రైవర్లు, హోటల్స్, ట్రావెల్ ఏజెన్సీలకు భారీ కమిషన్లు ఇచ్చి పర్యటకులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఒకప్పుడు బనారసీ చీరల పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి 10- 12 లక్షల మంది ఆధారపడేవారని, ప్రస్తుతం వారిలో 4 లక్షల మంది వరకు వృత్తి మారడం లేదా వలస కూలీలుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లారని ప్రతాప్ సింగ్ చెబుతున్నారు.

**క్యూఆర్ కోడ్‌తోనే అసలు చీరలకు గుర్తింపు**

ఒక్కో పవర్‌లూమ్ యంత్రం ఏర్పాటుకు లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు ఖర్చవుతుందని, ప్రస్తుతం అవి ఉపయోగం లేక రూ. 10- 15 వేల స్క్రాప్ ధరకు అమ్మాల్సిన పరిస్థితి వచ్చిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఒకప్పుడు ఆదాయ వనరుగా ఉన్న అవే యంత్రాలు ఇప్పుడు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ చీరల సమస్యకు పరిష్కారంగా ప్రతి అసలైన బనారసీ చీరకు క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు వ్యవస్థను తీసుకురావాలని ఇండియన్ వీవర్స్ సెల్ యోచిస్తోంది. ప్రతి చీరపై క్యూఆర్ కోడ్ అమర్చితే కస్టమర్లు స్కాన్ చేసి అది నిజమైన బనారసీ చీరనా కాదా అనేది సులభంగా తెలుసుకోవచ్చని నిర్వాహకులు అంటున్నారు. నకిలీ చీరల్ని బనారసీ చీరల పేరిట విక్రయించకుండా, అవి తయారైన రాష్ట్రాల పేర్లతోనే అమ్మాలని నేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పాలనలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి...)

వెల్లడించారు. బొగ్గు బ్లాకుల కోసం సింగరేణి ఎదురుచూస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి ప్రస్తుత పరిస్థితికి బీఆర్ఎస్ పాలనే కారణమని ఆరోపించారు. కేసీఆర్ అహంకారపూరిత పనులే దీనికి కారణమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.సింగరేణిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్.. పదేళ్ల పాటు సింగరేణిని ఓటు బ్యాంకుగా చూశారని విమర్శించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి అవసరాల కోసం ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ ను మోదీ ప్రభుత్వం ఇప్పించిందని వెల్లడించారు. సింగరేణి సమస్యలపై అనేక సార్లు ప్రధాని మోదీకిచెప్పినట్లు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



## జన్మదినం సందర్భంగా నిత్యవసర ల పంపిణీ

**టీ మీడియా, జులై 13, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని సూపర్ బజార్ సెంటర్ లో సోమవారం జంతు ప్రేమికుల సంఘం,పుర చైర్ పర్సన్ గొడిసెల సంధ్యరాణి రాజా రమేష్ ల ఆధ్వర్యంలో గోదావరిఖని వాస్తవ్యులు మీసాల సతీష్ కుమార్ 40వ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు 25 కేజీల బియ్యం,మూడు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంధం బాపురావు,పూల శ్రీనివాస్, మామిడి కుమార్,తోట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.